శ్రీరామచన్ద్ర పరబ్రహ్మణే నమః.

# శ్రీరామకాలనిర్ణయబోధిని.

ఇది

శ్రీమాన్ శ్రీ కోవిల్ కందాడై

వేంకట సుందరాచార్యులయ్యావారులుంగారిచే

రచింపఁబడినది.

OSMANIA UNIVERSITY
COLLEGE LIBRARY.

చెన్నపట్టణము

ఆనందముద్రాయంత్రాలయాధికారులగు

ఆర్. వేంకటేశ్వర కంపెనివారివలనఁ

ప్రకటింపఁబడినది.

1913.

దీని వెల.] *All Rights Reserved.* [౦-౮-౦.

డోదరీ ప్రలాపమును [1] విభీషణుఁడగ్రజున కగ్నిసంస్కారాది కృత్యములు జరపుటయు మఱునాఁడు (చైత్ర శు 2) [2] విభీషణుని లంకారాజ్యమునకుఁ బట్టాభిషిక్తునిఁ జేసిరి. లోకమున నాశౌచము పదిదినములుండుట యాచారముగ నుండ మరణానంతర దినమునఁ (రెండవదినము) బట్టాభిషేకముఁ జేయుటెటులని మన చదువరులకు మాత్రమేకాక వినువారలకుఁగూడ సందేహముగలుగక మానదు. కాన ప్రమాణమునువివరించెద. [3] అగ్నివేద, సమన్వితుఁడగు విప్రున కొకదినము మాత్ర మాశౌచ మనియు, కేవలవేదముఁ జదువు వానికి మూఁడుదినములనియు, రెంటహీనునకుఁ బదిదినములనియు స్మృతులలో గన్పట్టును గాన నితఁడగ్నివేదసమన్వితుఁడగుట నొకదిన మాశౌచమని నిర్ణయమొనర్చి మఱుదినమునఁ బట్టాభిషేక మొనర్పఁ జను. అనంతరము సీతాశోధనయు [4] తత్సమయ సమాయాత పితామహాది స్తుతియు, [5] హుతవహుఁడు తరుణాదిత్య వర్ణాభయగు జనకజను రామున కర్పించుటయు, విమానాగ్రగతుఁడగు దశరథున కంజలియొనర్చి యాశీర్వాదములఁ గొనుటయు [6] రామకార్యమున నిధనమొందిన వనచరులు పునర్జీవితులగుటకుఁ బురుహూతువలన వరములఁగొనుటయు ననునీకార్యములు చైత్ర శు 3 దినమున జరిగినయవి. [7] ఆరాత్రియంతయు నచటనే కడపి [8] యుదయమైనపిదప విభీషణుఁడు, స్నానాంగరాగ వస్త్రాభరణా

---

(1) 6-114-112 స దదౌ పావకం తస్య । విధియుక్తం విభీషణః । స్నాత్వా చైవార్ద్రవస్త్రేణ। తిలాన్దర్భాభిమిశ్రితాన్ । ఉదకేన చ సమ్మిశ్రా । న్ప్రదాయ విధిపూర్వకమ్ ॥

(2) 6-115-14 ఘటేన తేన సౌమిత్రి । రభ్యషించద్విభీషణమ్ । లంకాయాం రక్షసాం మధ్యే । రాజానం రామశాసనాత్ ॥

(3) యాజ్ఞవల్క్యః "ఏకాహాచ్ఛుధ్యతే విప్రో । యోఽగ్నివేదసమన్వితః । త్ర్యహాత్ కేవల వేదస్తు । ద్విహీనో దశభిర్దినైః ॥"

(4) 6-120-13 భవాన్నారాయణో దేవః । శ్రీమాంశ్చక్రాయుధో విభుః । ఏకశృఙ్గో వరాహస్త్వం । భూతభవ్యసపత్నజిత్ ॥

(5) 6-121-1 అఙ్కేనాదాయ వైదేహీ । ముత్పపాత విభావసుః ॥

(6) 6-123-13 సంయుక్తాస్య నిహతా యే । యే హతా యుధి రాక్షసైః । ఋక్షాశ్చ సహగోపుచ్ఛా। నికృత్తానన బాహవః ॥

(7) 6-123-24 లక్ష్మణేన సహ భ్రాత్రా । వాసమాజ్ఞాపయత్తదా । తతస్తు సా లక్ష్మణరామపాలితా । మహాచమూర్హృష్టజనా యశస్వినీ । శ్రియా జ్వలన్తీ విరరాజ సర్వతో । నిశాప్రణీతేవ హి శీతరశ్మినా ॥

(8) 6-124-1 తాం రాత్రిముషితం రామం । సుఖోత్థితమరిందమం । అబ్రవీత్ప్రాఞ్జలిర్వాక్యం। జయం పృష్ట్వా విభీషణః ॥ స్నానాని చాఙ్గరాగాణి । వస్త్రాణ్యాభరణాని చ । చన్దనాని చ దివ్యాని । మాల్యాని వివిధాని చ । ఉపస్థితాని త్వాం విధివ । త్వాం స్నపయిష్యంతి రాఘవ ॥

దుల నలంకరించుకొన దయచేయుఁడని శ్రీరాముని వేఁడ, [1] ధర్మచారుఁడగు భరతుని విడనాడి నేనొనర్పుటఁ దగదు గాన సుగ్రీవాదుల కందఱకును నలంకరింపుమని యానతీయ నటులు జరిగిన వెనుక భరతునిఁ జూడ చిత్తము త్వరపడుచున్నయది. విమానముఁగొని తెమ్ము పయన మొనర్చెదనన విభీషణుఁడు సర్వము సజ్జ మొనర్చి మా కార్యమునకుఁ దోడ్పడిన వానరుల రత్నవస్త్రార్థ విభూషితులఁ జేయుమన నతఁడు సంతసించి తగువిధమునఁ బూజయొనర్చ, రాముఁడు విమానారూఢుఁడై "మీరందఱు (వానరరాక్షసులు) మదినెంచి మిత్రకార్యమును నెఱవేర్చితిరి. మీ మీ రాజ్యముల సుఖముగ వసింపుఁ"డనిన [2] నందఱు కరముల మొగిడ్చి దేవర పట్టాభిషేకమును జూడఁ గోర్కిగలదు, గాన తమతోడ నయోధ్యకుఁ జని మరలి మా మా దేశములకుఁ బోయెదమని నుడువ నంత నందఱు విమానారూఢులై వినువీథిఁ బోవునెడ నియ్యది లంక, యిది వనచరనిశాచరులకు జరగిన సంగరరంగము, యిది మహేంద్రగిరి, యిది కిష్కింధ, యనినంత నె, సీత, తారాప్రభృతులగు వనచరయువతులతో నయోధ్యకుఁ జన నిచ్ఛగలదని నుడువుటయు నంత విమానమును నిలిపి యాదినమంత యచ్చోటన గడపి మఱుదినముదయమున వనచరసతులతోడన విమానారూఢులై చనునెడ ఋశ్యమూక పంపా శబరీ జనస్థాన పర్ణశాలా గోదావరీ సుతీక్ష్ణాశ్రమ శరభంగాశ్రమ చిత్రకూట ప్రయాగాదులఁ జూపుచు చనిచని [3] చతుర్దశసంవత్సరపూర్తి దినమగు నా పంచమి (చైత్ర శు ౫) దినమున భరద్వాజాశ్రమమునకుం జని మునింగాంచి నమస్కరింప ననామయుంబడుగ నాయనచే నతిథిసత్కారపూర్వకముగ వరంబులం గొని [4] ఋషియాజ్ఞచే యాదినమంతయు నచటనె కడు పందలఁచి పవనసూతింగని యయోధ్యకుం జని యటఁ గుశలంబు నెఱుఁగుమనియు శృంగిబేరపురమున గుహునకు క్షేమమును జెప్పుమనియు భరతునిం గాంచి మనయుదంతంబు సాకల్యముగఁ జెప్పి తన్ముఖవర్ణదృష్టివ్యాభాషణంబుఁ (మొగముతీరు చూపు పలుకు) ల రాజ్యంబెవరు పాలింప నెంచునో తెలిసికొనుమని పంప నపుడ చని గుహునిం గాంచి ప్రవృత్తంబు దెలిపి, యయోధ్యకుం గ్రోశమాత్రపథమున నాశ్రమమున

(1) 6-124-6 తంవినా కైకయీపుత్రం । భరతంధర్మచారిణమ్ । నమేస్నానంబహుమతం । వస్త్రాణ్యాభరణానిచ ॥

(2) 6-125-20 ఊచుఃప్రాంజలయోరామం । వానరాశ్చవిభీషణః । అయోధ్యాంగంతుమిచ్ఛామ । స్సర్వాన్నయతునోభవాన్ । దృష్ట్వాత్వామభిషేకార్ద్రం । కౌసల్యామభివాద్యచ । అచిరేణాగమిష్యామ । స్స్వాన్గృహాన్నృపతేసుత ॥

(3) 6-127-1 పూర్ణేచతుర్దశేవర్షే । పంచమ్యాంరఘునందనః । భరద్వాజముపాగమ్య । వవందేనియతోమునిమ్ ॥

(4) 6-127-18 అర్ఘ్యమద్యగృహాణేద । మయోధ్యాంశ్వోగమిష్యసి । బాఢమిత్యేవసంహృష్టో । ధీమాన్వరమయాచత ॥

నారచీరలజినములం ధరించి జటలం జెన్నొంది వ్యసనమున దీనుఁడై కృశుండునై కాషాయాంబరధరు లగు పురోహితామాత్యయుతుఁడగు నొకనిం గాంచి సన్నివేశముల నీతండు భరతుఁడని యెంచి యతనితో జనస్థాననివాసియు, జటాధారియు, రావణుని రణమునం గూల్చి జనకజను మరల నొంది యనుజసహితుఁడగు నీయగ్రజుఁ డిదె రాఁగలఁడని నుడువ నతిముదమున నొడలెఱుంగక పడియు లబ్ధసంజ్ఞుఁడై ప్రియవాదియగు వాయుసూతి నాలింగనమొనర్చి చిరకాలమున వనవాసముం జేయ నరిగిన మన్నాథుని చరితంబు వినం బ్రీతివొడముచున్నయది. బ్రతికి యుండిన సుఖములఁ బడయవచ్చు నను సామెతను సుఖము వినవయ్యె. నరరాజునకును వానరరాజునకును సమాగమ మెటులు జరగె నుడువుమని యడుగ నంజనీసూనుఁడు రామునివనవాసవిధమును పుత్రశోకమున దశరథునిమరణమును, దూతలం బంప నయోధ్యకు నీరాకయు నీరాజ్యకాంక్షారాహిత్యమును, చిత్రకూటమునకుం జని రాజాజ్ఞచేఁ బాదుకాగ్రహణమును నివి నీకుం దెలిసినవియే కద! నీవు చనిన వెనుక దండకారణ్యప్రవేశమును, విరాధవధయు, శరభంగదర్శనము నచ్చటఋష్యాశ్రమముల వసించుటయు, పంచవటీతీరవాసము, శూర్పణఖరాకయు, ముక్కుసెవులఁ దఱుఁగుటయు, ఖరదూషణాదివధయు, రావణునికడకుం జని యది దుఃఖించుటయు, మారీచసాహాయ్యమున రావణుఁ డేతెంచి సీతను హరించుటయు, లంకలో నొకరమ్యహర్మ్యమున నునిచి యనునయోక్తుల నుడివిన నసమ్మతిని జూప నశోకవనమున నామెనునుంచుటయు, సటకురంగమును జంపి రాముఁడు పర్ణశాలను జనకజం గానక గోదావరీప్రాంతవనముల వెదకుటయు, నంతకబంధదర్శనమున భావికాలశుభసూచకముల నతఁడు సెప్పఁ బంపాతీరమున సుగ్రీవునితో మైత్రియొనర్చి యాతనిశత్రుఁ డగు వాలినిం దునిమి వానరరాజ్యమునకుఁ బట్టంబు గట్టుటయు, దశకోటి వనచరులు సీతాన్వేషణంబునకుం జనుటయు ననేకదినములు గడన సంపాతియను గృధ్రరాజువలన జానకీవృత్తాంతంబు దెలిసికొని నేన (హనుమ) శతయోజనవిస్తారమగు లవణపయోధి లంఘించి సీతనుగాంచి యంగుళీయకమునిచ్చి చూడామణింగొని రక్కసులనుక్కడంచి లంకనుగాల్చి రామునకీయుదంతంబు విన్నవించుటయు, యుద్ధయాత్రయొనర్చి సేతువుబంధించి శ్రీరాముఁడు రావణుని, లక్ష్మణుఁ డింద్రజిత్తును దెగటార్చి బ్రహ్మేంద్రాదులవరంబులం గొని భరద్వాజాశ్రమమున నేఁడు నివసించె. [1] ఎల్లి పుష్యమీనక్షత్రమున నాయనను గనఁగలవని నుడువఁ జిరకాలమునకు మనోరథమీడేఱెనని శత్రుఘ్నుని రావించి సూర్యోదయమువఱకు పట్టణమలంకరింపఁ బనిచె. అట శ్రీరాముండు పరివారయుతుఁడై భరద్వాజాశ్రమమున నాదినముం (చైత్ర శు 5)తయుఁ గడపి మఱుదినము (చైత్ర బ 6) దయమున నందిగ్రామముచేరి భరతశత్రుఘ్నుల నుపలాలించి వి

(1) 6-129-57 తం గంగాం పునరాసాద్య । వసంతం మునిసన్నిధౌ । అవిఘ్నం పుష్యయోగేన । శ్వో రామం ద్రష్టుమర్హసి ॥

మానంబు ననిచిపుచ్చ నంత శత్రుఘ్నువచనమున జడలవిసర్జించి స్నానానంతరము న కయోధ్యంజేరి కౌసల్యా కైకేయీసుమిత్రలకు వందనంబులొనర్చి [1] సుగ్రీవాదులకు వేర్వేఱ నిలయపర్యంకములను దీపసహితములుగ నేర్పఱచి [2] యుషఃకాలమున వానరులు పారావారజలంబు లభిషేకార్థము తెచ్చిన పిదప నుదయానంతరము ధాతృ సం॥ చైత్ర శు 7 గురువారముపుష్యమీనక్షత్రమునఁ బట్టాభిషిక్తుఁడగు సమయమున భరతలక్ష్మణులు వ్యజనముల విసర శత్రుఘ్నుఁడు ఛత్రముంబూన వానరరాక్షసేంద్రులు వింజామరలు వీవ, పవనసుతుఁడు పాదములనొత్త [3] శ్రీరామచంద్రుని సీతతోఁగూడ రత్నమయపీఠమున వసిష్ఠుఁ డునుపఁ బట్టాభిషేకం బపరిమిత వైభవమున జరుగునెడ దేవతలు స్తుతించిరి, గంధర్వులు గానము చేసిరి. అప్సరసలు నర్తనములు సలిపిరి, పుష్పవృష్టియుంగురిసె. అంత నాయుత్సవమును నేత్రసాఫల్యముగ నందఱు(పురజనులు పరజనులు) గాంచి తమతమ యునికికిఁ దగునటులు బహుమతులఁ గొని వానరులందఱుఁ జనుటయు నా సం॥ చైత్ర బ 30 రోహిణీనక్షత్రయుతమందవాసరమున [4] నిక్ష్వాకుకులధనమగు శ్రీరంగధామమును విభీషణుఁడు పొంది లంకకుం జనియె. అనంతరము వేనవేలువత్సరములు రాజ్యపాలన మొనర్చి యశ్వమేధాదిక్రతువులం జేసి సమస్తదేవతల సంతుష్టి పఱిచినట్లు వాల్మీకివిరచితమున విశదమగుచున్నది.

---

(1) 6-131-47 పాణౌగృహీత్వా సుగ్రీవం । ప్రవివేశతమాలయమ్ । తతస్తైలప్రదీపాంశ్చ । పర్యఙ్కాస్తరణానిచ । గృహీత్వా వివిశుఃక్షిప్రం । శత్రుఘ్నేనప్రచోదితాః ॥

(2) యథా ప్రత్యూషసమయే। చతుర్ణాంసాగరాంభసామ్। పూర్ణైర్ఘటైః ప్రతీక్షధ్వం తథా కురుత వానరాః ॥

(3) 6-131-59 తతస్స ప్రయతో వృద్ధో । వసిష్ఠో బ్రాహ్మణైస్సహ । రామంరత్నమయే పీఠే । ససీతంసన్యవేశయత్ ॥

(4) 6-131-91 లబ్ధ్వాకులధనంరాజా । లంకాంప్రాయాద్విభీషణః ॥

పూర్వభాగము-సమాప్తము.